## పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది



నర్సంపేట: ధరణిని రద్దు చేస్తే మళ్ల పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తుది. కాంగ్రెస్ ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామనడమంటే రైతులకు అన్యాయం చేయడమే. ఇప్పుడు రైతుల భూములు వారి పేర్ల మీదే ఉన్నాయి. ఏ సమస్య లేకుండా ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టారు. సీఎం కేసీఆర్ నిర్ణయంతో అందరి భూములకు రక్షణ ఉంది. ధరణి వల్లే రైతులకు రైతుబంధు సాయం అందుతున్నది. ధరణిని తొలగించి భూ భారతిని ఏర్పాటు చేస్తామనడం సరికాదు. దీనివల్ల పాత పద్ధతులు వస్తాయి. భూ భారతి కూడా గతంలో ఉన్నదే. గతంలో ఒకరి భూములు మరొకరి మీద రాయడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. గ్రామాల్లో గొడవలకు దారితీశాయి. ఈ వ్యవస్థను చక్కదిద్దేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఆలోచించి ధరణిని ఏర్పాటు చేశారు.

**- బుర్రి తిరుపతి, అమీనాబాద్**

## కౌలుదారులొస్తే అసలు రైతులకు ఎసరు



నెక్కొండ: కాంగ్రెస్ పార్టీ ధరణి పోర్టల్‌ను మార్చి కౌలు రైతుల కాలమ్‌ను తీసుకొస్తే భూమిగల అసలు రైతులకు ఎసరొస్తది. కౌలుదారుల పేర్లను తీసుకురావడంతో వ్యవసాయం చేయని అసలు రైతులు తమ భూములను పడావు పెడుతరు. కొంత వరకు వ్యవసాయ భూములు బీడుగా మారుతాయి. మూడు నాలుగేళ్లు కౌలు చేసిన రైతులు ధరణి పోర్టల్ లేకపోతే దొడ్డి దారిన అసలు రైతుల భూములను తమ పేరిట పట్టా చేసుకుంటారని భయపడి చాలామంది రైతులు తమ భూములను కౌలు ఇవ్వకుండా ఉంటరు. ధరణి పోర్టల్‌ను మారిస్తే అసలు రైతులు, కౌలు రైతుల మధ్య కొట్లాటలొస్తాయి. వ్యవసాయం పడిపోవడంతోపాటు అక్రమాలు చోటుచేసుకుంటాయి.

**- ఇటుకాల యాకయ్య, రైతు, గుండ్రపల్లి**



ప్రజలే నా బలం.. వారే మా ఆస్తి

# భవిష్యత్‌ను తీర్చిదిద్దేది బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోనే..

- **ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ఎంతో అభివృద్ధి చేశా**
- **శివనగర్ రాజకీయ జన్మనిచ్చింది**
- **మీ బిడ్డగా ఆశీర్వదించండి..**
- **ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్**

ఖిలావరంగల్, నవంబర్ 20: తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విధంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, మంగళహారతులతో అడుగడుగునా స్వాగతం పలికారు. యువకులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ శివనగర్ తన చేయి పట్టుకొని నడిపించి రాజకీయాల్లో తీసుకొచ్చి ఈ స్థాయిలో నిలిపిందని గుర్తుచేసుకున్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే తూర్పు రూపురేఖలు పూర్తిగా మారుస్తానన్నారు. ఇప్పటికే శివనగర్‌ను రోల్ మోడల్‌గా తీర్చిద్దానన్నారు. వాడవాడలా సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని చెప్పారు. శివనగర్ వరద ముంపునకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టి సఫలమయ్యామన్నారు. డ్రైనేజ్ నిర్మాణంలో ఇండ్లు కూల్చే పరిస్థితి వస్తే.. దగ్గరుండి ఆ ఇండ్లు కోల్పోకుండా చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసి ఈ ప్రాంతం ముంపునకు గురికాకుండా చేశానన్నారు. ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన తనను మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీశ్, బీఆర్‌ఎస్ నాయకులు మేరుగు అశోక్, గడ్డం రవి, ఇన్‌చార్జి రాజేశ్, మంద మహేందర్, నామాని రాజ్‌కుమార్, కలకొండ అభినాష్, సాంబయ్య, మంద అక్షిత్, పోలెపాక రాజు, గోగుల ఇందిర, అరుణ, మోహినీఘూటె, సోమలక్ష్మి, ఉమ, విజయ, స్వప్న, రాధిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, శివనగర్‌లోని రుద్రమాంబ నగర్‌లో జారతి దేవి, మంద మహేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ హాజరు కాగా, రుద్రమాంబనగర్ ప్రజలు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.



ఎమ్మెల్యే నరేందర్ ప్రచారానికి మద్దతుగా హాజరైన స్థానికులు

### అందరికీ అండగా ఉంటా

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలా ఆదుకుంటానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఓరుగల్లు పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశాయిపేట రోడ్డులోని కేఆర్ గార్డెన్‌లో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటర్స్ అసోసియేషన్ నన్నపునేనికి పూర్తి మద్దతు తెలిపి ఏకగ్రీవ తీర్మానం చేసింది. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ పెయింటర్స్ అసోసియేషన్ వారికి అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వంచనగిరి, పర్వతగిరి వాళ్లతో మనకేం లాభం ఉండదని, తాను పక్కా లోకల్ అని, మీ ఆపతి, సంపతిలో అండగా ఉంటూ ఆదుకుంటానని ఎమ్మెల్యే నరేందర్ హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఎన్నికల ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామికి జ్ఞాపికలు అందజేసి పూలు చల్లుతున్న ప్రజలు

### అన్ని వర్గాలకు బీఆర్‌ఎస్ అండ

బీఆర్‌ఎస్ సర్కారు అన్ని వర్గాలకూ అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానంలో నన్నపునేని సోమవారం వాకర్స్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదానంలో వాకర్స్ కోసం తగిన వసతులు ఉన్నాయని, ఇంకా ఏమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేశ్‌కుమార్ జోషి, కావటి కవితా రాజుయాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### వీవర్స్‌కాలనీలో ఏకగ్రీవ తీర్మానాలు..

వరంగల్ 12వ డివిజన్ వీవర్స్ కాలనీతోపాటు అనుబంధ కాలనీలు సమావేశమై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మద్దతు పలికాయి. ఈ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎనిమిది కాలనీవాసులు తనకు మద్దతు తెలుపుతూ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే చైతన్యంతో బీఆర్‌ఎస్ సర్కారు ఏర్పాటుకు కృషి చేయాలని, ఎన్నికల తర్వాత ఈ ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కావటి కవితా రాజు పాల్గొన్నారు. అనంతరం నన్నపునేని దేశాయిపేటలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన బాధితులను పరామర్శించారు. బాధితులు సిగ స్వరూప, సిగ కరుణాకర్, జన్ను చంద్రబాబుతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలు, మృతి చెందిన జాన్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, రాంకీ యాదవ్, జన్ను శరత్ పాల్గొన్నారు.

### నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తా

గిర్మాజీపేట: వచ్చే ఎన్నికల్లో తనకు మరోమారు అవకాశం కల్పిస్తే తూర్పు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 42వ డివిజన్‌కు చెందిన కురుమ సంఘం నాయకులు మండల సీతారాములు, మండల రాములు, యాదవ సంఘం నాయకుడు సాంబయ్య సుమారు 40 మంది సభ్యులతో కలిసి శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, ఎన్నికల ఇన్‌చార్జి కొంతం తారా మోహన్, డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### గుడిసెవాసులు అండగా నిలవాలి

కరీమాబాద్: గుడిసెవాసులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. జక్కలొద్దిలోని గుడిసెకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ సర్కారుదేనన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు ఎదురులేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు.

# పథకాలను వివరిస్తూ..

- **బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**
- **ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరించిన పార్టీ నాయకులు**
- **కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి**
- **తూర్పులో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపు**

గిర్మాజీపేట/కరీమాబాద్/ఖిలావరంగల్, నవంబర్ 20: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 25వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు జన్ను శ్యామ్ మండిబజార్‌లోని నిజాంపూర్‌లో, 28వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తుమికి రమేశ్‌బాబు, ఎస్‌కే రహమాన్, ఎండీ అమీన్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు. అలాగే, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. వరంగల్ 37వ డివిజన్ పడమరకోటలోని దళితవాడ, మధ్యకోటలోని మైనార్టీ వీధుల్లో నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్, శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు విజయ్, ఇన్‌చార్జి బిల్లా రవి, నాయకులు అర్షం రాంబాబు, బొలుగొడ్డు శ్రీనివాస్, సంగరబోయిన ఉమేశ్, వనపర్తి కరుణాకర్, నలిగంటి నవీన్, మేకల ఎల్లయ్య, ఎండీ ఉల్ఫత్ పాల్గొన్నారు. అలాగే, కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో 38వ డివిజన్‌లోని పడమరకోట, రుద్రమాంబనగర్‌లో విస్తృత ప్రచారం చేశారు.



గిర్మాజీపేట: 25వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కరీమాబాద్: ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చందన, నాయకులు

### వాడవాడలా బీఆర్‌ఎస్ ప్రచారం

పోచమ్మమైదాన్: నన్నపునేనిని గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. 21వ డివిజన్ తిలక్‌రోడ్డులో కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముష్కె ప్రమీల, దుబాసి సమ్మక్క, దుబ్బ శ్రీనివాస్, అనిల్‌కుమార్, గొలెన రవి పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేనేత సంఘాల్లోకి వెళ్లి కార్మికులందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ పార్టీ నాయకులు, కుల సంఘాలతో కలిసి సభలు, సమావేశాలు నిర్వహించారు.

### నరేందర్ గెలుపుతోనే అభివృద్ధి

కాశీబుగ్గ: నన్నపునేని నరేందర్ గెలుపుతోనే ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి అన్నారు. 20వ డివిజన్‌లోని పలు కాలనీల్లో కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ద్విచక్ర వాహనాలపై తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెండ్యాల సోను, చిమ్మని గోపి, ఇక్బాల్, చిర్ర అభిషేక్, కోమటి కిశోర్, బేతి రాజు, బాల మోహన్, రాయి దామోదర్, శ్రీనివాస్, శ్యామ్ పాల్గొన్నారు.